కథ

# రథయాత్ర

శ్రీ చాగంటి సోమయాజులు

బొంగరం పట్టుకొని బయల్దేరేడు. బొంగరం కొని మూడు రోజులే అయింది. చూడ్డాని కొచ్చిన చుట్టం చేతిలో పెట్టేడు అర్దణా. దమ్మిడీ యిచ్చి స్వయంగా ముల్కి వేయించుకొన్నాడు తాత పేని పెట్టేడు చేకుతాడు.

హైస్కూల్లో కెళ్ళాడు. తోటి కుర్రాళ్లెవరూ రాలేదు. వెనక వరండాలో కెళ్ళాడు. దగా చేశారు. వస్తామని ఎవరూ రాలేదు. కుక్క జాలితో బొంగరం తిప్పాడు. ఎరుపు, ఆకుపచ్చ రంగుల లక్క బొంగరం గింగని రింగు పెడుతూ కునుకు పెట్టింది. అబ్బాయి బుర్రంతా ఎర్రగా, ఆకుపచ్చగా కునుకు పెట్టిన బొంగరం పై భాగంలో ఐక్యమై పోయింది.

అలాగా తిరుగుతున్నప్పుడు జాలితో పైకెత్తి చేతిలో కెక్కించుకొంటే బాగుణ్ణు. ముల్కి కత్తిలాగుంది. చెయ్యి కన్నం పడి పోతుంది. పందేల్లో చింతగుంపు బొంగరానికైనా దెబ్బకి పేడు ఊడిరావాలి వెధవబాధ. ముల్కీకి అంతవాడి ఒక విధంగా వుంటేనే మంచిది. ఇంకొక విధంగా వుండనే గూడదు.

బొంగరం ముల్కి అంచుల మీంచి కర్రని తిరిగి తికమకగా కొట్టుకొంటూ ఆగిపోయింది. అబ్బాయి ఆలోచించాడు. చాలా దూరం ఆలోచించాడు.

భూమి గుండ్రంగా బల్లపంలాగుంటుందని, బొంగరంలా గిర్రని తిరుగుతున్నాదనీ చెప్పేడు మేష్టరు. కాని హిరణ్యాక్షుడు భూమిని చాపలా చుట్టేశాట్ట, అదీ ఆ మేష్టరే చెప్పేడు. బల్లపం లాంటి భూమిని చాపలా ఎలా చుట్టాడో? సమన్వయం కాక అబ్బాయి బుర్ర బద్దలైపోయింది. ఇలాంటి సందేహాల నడిగితే మేష్టరు సరిగ్గా సమాధానం చెప్పి సందేహాలు తీరుస్తారా? వెట కారాలాడుతాడు. క్లాసంతా పకా పక నవ్వుతారు.

హిరణ్యకశిపుడి కడుపున ప్రహ్లాదుడు పుట్టేడు కాని తానే పుడితే? చక్కా చంద్రుడికి ముల్కీ వేయించుకుని, వాసుకిని తాడుగా తీసుకొని బృందావనంలో బొంగరం తిప్పుకున్ణు.

శ్రీరాముడి కథ చెపుతూ 'నాన్న చెప్పిన మాట వినాలని'

మేష్టరు చెప్పేడు. రాముడు తండ్రిమాట వినే అడవులకుపోయి నానాబాధలూ పడ్డాడు. మరి ప్రహ్లాదుణ్ణి గొప్పవాడంటా రెందుకూ ? తండ్రి చెప్పినట్టు వినలేదుసరికదా విష్ణుమూర్తి చేత తండ్రి ప్రాణాలు తీయించేశాడు.

హైస్కూలు పక్కింటి పెరట్లో ఎర్రగా, పచ్చగా బాదం చెట్టు ఆకులు మూడుగంటలెండలో మెరుస్తున్నాయి. పచ్చగా కాయలు, ఎర్రగా పళ్లు గుత్తులు గుత్తులుగా వేళ్ళాడుతూ ఉంటే పచ్చని రామచిలకలు ఎర్రని ముక్కులతో పొడుచుకు తింటున్నాయి. ఇటికె ముక్కని అబ్బాయి పైటని విసిరితే దెబ్బకి గుత్తికి గుత్తీ కాయలూ పళ్ళతో రాలింది. అందులోంచి ఆకుపచ్చని సాలీడు తొందరగా గోడమీదికి పాకిరి పోయింది. అరుస్తూ రామచిలకలు పచ్చతోరణంలా గెగిరిపోయాయి. అబ్బాయి బుర్రంతా ఎర్రగా ఆకు పచ్చగాఅయిపోయింది. 'ఎవడ్రా వెధవ ?' అంటూ లోపలినుంచి కేక వినబడ్డాది అబ్బాయి గుండె గడగడలాడినా అందినకాడికి కాయల్ని ఏరుకొని స్కూలువతల వరండాలోకి పారిపోయాడు.

పళ్ళపై తొక్కలు కొరుక్కుతింటూ చూచాడు గోడమూల దాగరంతా సాలిగూడు కనబడ్డాది. చిక్కగా, సన్నంగా, ధవళంగా నేయబడ్డాది. అలాంటి పట్టుశాలీ వలువలు పెళ్ళానికి కట్టబెట్టాలి. సాలిగూట్లో ఇంకా మంచుబినుకులు కనబడ్డాయి. అప్పుడప్పుడే పడుతున్న మధ్యాహ్నం ఎండలో పచ్చగా, ఎర్రగా జిగాలుమంటూ మెరుస్తున్నాయి. అలాంటి రవ్వలహారం పెళ్ళాం మెళ్ళోవెయ్యాలి.

బాదం కాయ లొట్కకుడూ తింటే బాగులేదు. ఊరించవాని కెదురుగా ఒక్కడైనా లేకపోయాడు అన్ని బాదం కాయలు దొరికాయంటే ఎవళ్లూ తరవాత నమ్మరేమో అని భయపడ్డాడు. కిటికీ ఎక్కి వానం మీద ఎగబాకి వెలిసిమీద కాయలన్నీ తిండం మాని దాచాడు. బాదం కాయల్లో, సాలిగూట్లో, మంచుబిందుల్లో పిచ్చి ఆలోచనల్లో మరిచిపోయాడు. తాను ఇల్లు బయలుదేరిన కారణం. 'అమ్మబాబో!' అని పెద్ద కేకేసి పరిగెట్టాడు.

ఆవేళ మారు రథయాత్ర

మండావారి చిన్న గాణ్ణీ, బొంతావారి బొట్టెణ్ణి, పైడితల్లిసీ పోగుచెయ్యాలి. నలుగురు రాక్షసులనీ వెంటపెట్టుకొని యాత్ర వెళ్ళాలి ... పరుగెట్టాడు బొంతా వారింటికి. వాళ్ళ బొట్టెడు లేడు. పరిగెట్టాడు మండా వారింటికి. వాళ్ళ పిల్లడూ లేడు. వాళ్ళంతా తన్ని మోసంచేసి రెండింటికే వెళ్ళిపోయారు దగాకోర్లు

పోనీ, బతికాడు. వాళ్ళతో ఇసకగడ్డల్లో గెంతడం, మచ్చ కొండెక్కడం, అల్లరి తప్పిపోయాయి. వాళ్ళంతా బికారీలు. తనో? ఆ సంకాను బనాయి ఐశ్వర్యవంతుడు. వాళ్ళనాన్న మురిపించి మురిపించి ఎలాగైతేనేం కాణీ ఇచ్చాడు. అమ్మ అడగ్గానే పారేసింది అర్ధణా, అది తాతయ్య చూచి ఒక్క కాణీయే ఇచ్చి 'చాల్లే' అనేశాడు. పారవలసీచోట పెద్దవాచిక పారందికాదు. అమ్మమ్మ రహస్యంగాపిలిచి మరీ ఇచ్చింది అర్ధణా. అమ్మమ్మ దగ్గర ఏ. ఆవకాయ గూనలవారో ఎవరికీ తెలియకుండా డబ్బు ఉంటుంది

ఇంట్లో బియ్యం అవీ దొంగచాటుని అమ్మి ఏకాశినాడు కొబ్బరి కాయలు కొని దేవాలయంలో అభిషేకం చేయిస్తుంది.

కాశీ రంకులరాట్నం కాణీ పకోడీలు, అర్ధణా కిర్రు చక్రం తప్పవు. అక్కడి కెంతున్నా? అర్ధణా బొమ్మల లాటరీ వెయ్యొచ్చు. నెమలిమీద కాస్తే, మూడు నెమళ్లు వస్తే రెండు కానులకే ఆరుకాను లొస్తాయి. అప్పుడో తోక తక్కువ తొంభై కొనుక్కోవచ్చు.

పెద్ద వీధిని బడి వేలకొద్ది జనం బయల్దేరారు. పల్లెటూరి వాళ్లు మందలు మందలుగా వెళ్తున్నారు. తోవ తప్పిపోకుండా ఒకరి చేతులొకరు పట్టుకున్నారు. వెర్రివాళ్లు. దాసన్నపేటలో తోవ తప్పిపోవడం ఏమిటి? అబ్బాయి కన్ని వీధులూ తెలుసు. తెలియని చిక్కు వీధుల మధ్యనుంచి వెళతూ వుంటేనే సరదా. చిన్న చిన్న వీధులన్నీ ఆఖరికి తెలిసిన పెద్ద వీధులకి తేలుతూనే వుంటాయి. అబ్బాయికి పట్నాల్లో వీధుల రహస్యం బోధపడింది.

వో తాతగారు చక్రాల కుర్చీమీద మనవణ్ణి యీడ్చుకొంటూ వొస్తున్నాడు. మనవణ్ణి చూచుకొంటూ తాత మొహం పొంగిపోయింది. మనమడు దూదిపేడా తింటూ చొంగలు కార్చుకొంటున్నాడు కిందికీ మీదికీ ఎగిరే అట్టకోతివి పట్టుకొన్నాడు.

వాళ్ళ క్లాసు మేష్టరుగారు గబుక్కున కనబడ్డారు. అబ్బాయి గుండె లటుక్కుమంది. అదెందుచేతో మేష్టర్ని చూస్తే ఏమేనా భయం వేస్తుంది. మేష్టరుగారు ఎడపిల్లణ్ణి చంకలో పెట్టుకొన్నారు. పెద్ద పిల్లడు పక్కన నడుస్తున్నాడు. ముందు నడుస్తున్నాదో బోడెమ్మ. వెనక నడుస్తున్నాది బుర్రొంచుకొని, చందనం బొమ్మ పట్టుకొని, చంటి పిల్లాణ్ణెత్తుకొని చందనం బొమ్మలాంటి మేష్టరాణీ. తెల్లగా పళ్ళిగిలించి ఎందుకో నవ్వుతున్నాది.

మేష్టరిగారి చంకలో పిల్లాడి ముక్కోడి పోతున్నది మేష్టరుగారు (అసహ్య మెంచేతలేదో?) ముక్కు తుడిచి తొడ మీద పంచకి తుడుచుకొంటున్నాడు. ఛీ! ఛీ! అదిచూచి అబ్బాయి వొళ్ళంతా అసహ్యంతో జలదరించింది. మేష్టరుగారు కూడా ఇలాంటి పనులు చేస్తాడో అనుకొన్నాడు. మేష్టరుగారికీ పెళ్ళాం పిల్లలుంటారా అని తెల్లబోయాడు. ఉంటారన్న సంగతి ఎంచేతో అబ్బాయికి అదివర కెప్పుడూ తట్టలేదు.

దబ్బులెవ్వరూ కాజెయ్యకుండా ఆడ్డంగా జేబునిండా బొంగరం ఇరికించి, జాలు మెళ్లో చుట్టపెట్టుకుంటూ జనప్రవాహంలో పడ్డాడు. గుండ్రంగా ఎత్తుగా వున్నాగి జేబు. పచ్చగా ఎర్రగా బొంగరం పై భాగం కనబడుతున్నాది అ స్తమానం దాన్నిమారు, చేత్తో నవరిస్తూ నడుస్తున్నాడు. సరికొ త్త బొంగరం, అసలు శృంగవరపు కోట లక్క బొంగరం. పడుచువాడికి ప్రియురాలి ముఖం కన్నా ప్రియతరంగా ఉన్నది అబ్బాయి గుండెలి మీదా బొంగరం.

ఓ బోడెమ్మ పెద్ద కృష్ణుడి బొమ్మని గుండెలికి గట్టిగా అదిమి పట్టుకొని వో వారగా చీమలా నడుస్తున్నాది. అబ్బాయి పక్కన నవ్వి 'బోడెమ్మగారూ! బాగున్నారా?' అనిపలకరించాడు.

ఓ బోడెమ్మ పెద్ద కృష్ణుడి బొమ్మని గుండెలికి గట్టిగా అదిమి పట్టుకొని వో వారగా చీమలా నడుస్తున్నాది. అబ్బాయి పక్కన నవ్వి 'బోడెమ్మగారూ! బాగున్నారా?' అని పలకరించాడు.

'నీకేం పోగాలంరా గుంటకక్కా గట్టా!' అని బోడెమ్మ పళ్ళు బిగించింది. ఆ రకంగా తిట్లు తింటూవుంటే సుఖంగా వుంటుంది. అబ్బాయికి సంతోషానికి బదులు విచారం పట్టుకుంది. బోడెమ్మని బాగా అల్లరి పెట్టడానికి బొంతావారి బొట్టెడైనా సమయానికి లేకపోయాడు. ఎంతైనా నలుగురున్న సాటిరాదు. ఒంటిగాడై పోయాడు. అల్లరి లేకపోతే తీర్థమేమిటి?

'బోడెమ్మగారూ! కృష్ణుణ్ణి గట్టిగా పట్టుకోకండి, మంచివాడుకాడు' అన్నాడబ్బాయి.

'గుంట చచ్చినాడా!' అని మీదికి ఏం చేదామనో బోడెమ్మ వెళ్ళింది. అబ్బాయి బెదిరి పోలేదు.

'బొమ్మ పడిపోతుంది. కోపం వొద్దు బోడెమ్మగారూ! శాంతం భోషాణం—శాంతం భోషాణం' అని హితోపదేశం చేస్తూ

మెల్లిగా వెళ్ళిపోయాడు కాని నవ్వు పట్టలేకపోయాడు. రోడ్డుమీద ఇన్ని నిముషాలు నిలబడిపోయి, గూనివానిలాగ వొంగిపోయి నవ్వి నవ్వి చచ్చాడు

రథయాత్ర దగ్గిర పడ్డాది

పెద్ద దుకాణం నిండా కుండబొమ్మలు నింపేశారు. ధగధగలాడుతున్నాయి బొమ్మలు! వాట్నిచూస్తూ నిలబడ్డాడు అందులో చాలా బొమ్మలు వాళ్ళింట్లో ఉన్నవే మురళీ కృష్ణుడు, శేషశాయి, గజలక్ష్మి, మడిగాళ్ళేసుకున్న గాంధీ వాళ్ళక్కయ్య ఎలాగా దసరా కొచ్చి బొమ్మల కొలువు పెడుతుంది భోషాణంనిండా బోలెడు బొమ్మలున్నాయి – బూజు దులపాలిగాని.

బొమ్మల దుకాణం దగ్గిర ఆ బొమ్మలన్నింటికన్నా అందమైన అమ్మాయి కనబడ్డాది ఆరేళ్ళది. దాన్ని చూస్తూ అబ్బాయి నిలబడిపోయాడు దానిమొహం తెల్ల మతాబాలాగా వెలుగుతున్నది. చక్కని చుక్క. అబ్బాయి ఎగాదిగా వెర్రివెధవలా చూచినా అమ్మాయి కన్నెత్తి చూచింది కాదు దాని జబ్బమీద కొట్టి తనే అడిగేడు· 'మీ యింటిపేరు? ' అమ్మాయి అప్పుడు వాణ్ణి చూచి 'మంగువారు' అన్నాది. అమ్మాయికి సిగ్గులేనేలేదు. వాళ్ళమ్మమ్మ పెళ్ళానికి మొగుడిదగ్గర సిగ్గు ఉంటుందని చెప్పిందే 'అన్నట్టు ఇంకా ఆ పిల్ల నాకు పెళ్లాం కాలేదు కదూ' అనుకొన్నాడు.

'నీ పేరు'? అనడిగాడు.

'తాయారు'

'తాయిలం కొనిపెడత తయారుకి' అంటూ చిన్న కవీశ్వరు డయిపోయాడు అతని గుండెలు పాడింది అతని గుండెలు వాణి కింది పిల్లకి పెళ్లయిపోయిందేమో?నీకుపెళ్ళయిందా?'అనిఅడిగాడు 'చిన్నపిల్లలకి పెళ్ళవుతుందా?' అని అమ్మాయి నవ్వింది ఫస్టుగా కుదిరింది మంగువారి తాయారు మా మంచి పిల్లా పెళ్లాడు తాను, పెళ్ళాడతాను' అంటూ అమ్మాయి చెవిలో ఊదేడు. 'ఇదేంటి పిల్లాడా? ఫో' అన్నది. తాయారు నవ్వుతూ దాని మొహం ఎపుడూ ఆరని తెల్లని మతాబా.

తాయారు తల్లి అబ్బాయిని చూచింది

'ఎందుకబ్బాయి అలా నిలుచున్నావు?' అని మహాఘాటిగా అడిగింది. సమాధానం చెప్పలేక కటకట లాడాడు

'తాయరూ!' చేతిలో పొట్లాంవున్నదా? దొంగవెధవలు సు గా గెద్దలా తన్నుకుపోతారు ' అన్నది కాబోయే అత్తగారు అబ్బాయికి మహాకష్టమనిపించింది.

'తాయరూ!' చేతిలో పొట్లాంవున్నదా? దొంగవెధవలుసు గా గెద్దల్లా తన్నుకుపోతారు' అన్నది కాబోయే అత్తగారు అబ్బాయికి మహాకష్టమనిపించింది.

'అన్యాయం మాటలాడకండి నేను దొంగను కాను, కావలిస్తే మీ అమ్మాయికి నేనే ఇస్తాను, నాదగ్గరా ఘకానులున్నాయి' అన్నాడు గర్వంగా.

'గొప్పగుంట వెధవ్వి! చింకిచొక్కా నువ్వు' అన్నది అబ్బాయి చిన్నబోయాడు. మొహం పచ్చగా ఐపోయింది అప్పుడు కనబడ్డాయి – జుబ్బమీద చిరుగు, మెడమీద రగుడు, చెవుల మీంచి వేళ్ళాడుతూ బొద్దులా మంచిచొక్కా తొడుక్కుంటా మనే అనుకున్నాడు ఆ తోపులాటలో పాడైపోడానికి మదత

చొక్కా ఎందుకన్నాడు ? వాళ్ళ నాన్న ఇలాగ్గా అవమానపడవలసి వస్తుందని కలగన్నాడా ?

'మాసి పోతుందని మంచిది కట్టలేదు నాకు సిల్కు చొక్కాలే వున్నాయి ' అన్నాడు

'చాలు పో ' అవతలికి' అని గట్టిగా కసిరింది అత్తగారు.

'ఎందుకా అబ్బాయి నలా కసురుతావు ;' అన్నాడు కాటికోయే మామగారు – తాయారు నాన్న.

'దొంగ వెధవ డీ' అన్నాది అత్తగారు

'అన్యాయం మాటలాడకండి' అన్నాడబ్బాయి.

'నాన్న ' ఆ అబ్బాయే నన్ను పెళ్ళాడుతాట్ట అలా పాడుతున్నాడు' అన్నది తాయారు.

'దొరికి పోయానురా దేముడా, అనుకొన్నా డబ్బాయి. చెవులెర్రబారి వొంటినిండా వెంట్రుకలు లేచి నిలుచున్నాయి

'ఓరి వెధవా ! అందుకా అలా పులూ పులూ చూస్తున్నావు ? పట్టుమ పదేళ్ల లేవు ' కలికాలం వెధవా !' అన్నాది అత్తగారు.

'నువ్వెవరబ్బాయివి ?' అడిగాడు మామగారు

'మేము బాగా డబ్బున్న వాళ్ళం మా తాతయ్యకి రెండు వేలొస్తాయి.

'అయితే నీ వెప్పుడు పెళ్ళిచెయ్యమన్నావు?"

'ఏమో మాతాతనడగండి' నిజమే అనుకొన్నాడు తిట్లుతిన్నా, పెళ్లాం దొరికిందనుకున్నాడు. వాళ్ళకేం 'బోలెడంత డబ్బున్నాది. ఎగిరి గంతేసి ఎవరు పడితేవాళ్ళు తనకి కట్నాలూ, కానుకలూ ఇచ్చి పిల్లని తన కాళ్ళమీద పడేస్తారని వాళ్ళమ్మమ్మ చాలాసార్లు చెప్పింది

'ఛీ వెర్రి వెధవా!' అన్న మామగారి ఆఖరి కసురుతో వెనక్కి వెనక్కి చూస్తూ, తాయారు మొహం జ్ఞాపకం బాగా వుంచుకొని వెళ్ళిపోయాడు వాళ్లమ్మమ్మతో చెపితే తనకి. తాయారుని తప్పకుండా పెళ్ళిచేస్తుంది తెల్లటిపిల్ల అయితే కట్నాలైనా అడక్కుండా చేసుకొందామని అమ్మమ్మ చాలా సార్లు చెప్పింది.

రధయాత్ర పెళ్ళున విరిగిపడి సముద్రంలా పొంగిపోతోంది. జనం తిరగబడి కెరటాల్లా ముందుకి కొట్టుకొస్తూ వెనక్కి వెళుతున్నారు తోరణాల్తో, అరటి చెట్లతో, అలంకరణలతో శ్రీ జగన్నాధస్వామి రధం ముందుకి కళకళ్లాడుతూ జేగంటల్తో వొస్తున్నది

అబ్బాయి ఆరుకాసు లైశ్వర్యంతో తీర్థం లోపలకెళ్ళాడు. పెద్దవాళ్ళ కాళ్ళల్లోంచి సందుచేసుకొని దూరుతూ ముందుకు సాగాడు ఆకాళ్ళ సందుల్లోంచి రధయాత్ర హోరులోంచి తాయారు మొహం కనబడుతున్నాది అబ్బాయి మహాజన సముదాయంలో కలిసిపోయాడు జనాని కవతల రంకుల రాట్నాలు రంయ్యిని తిరుగుతున్నాయి.